క్లుప్తంగా

ఆహ్వాన పత్రిక అందజేత



తరిగొప్పుల: మండలకేంద్రంలో ఈనెల 24,25 తేదీల్లో నిర్వహించే బొడ్రాయి, దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయన వెంట ప్యాక్స్ డైరెక్టర్ అర్జుల సుధాకర్‌రెడ్డి, నాయకులు చిలువేరు లింగం, ముద్దసాని వెంకట్‌రెడ్డి, బూస యాదగిరి ఉన్నారు.

మైక్ సెట్ బహూకరణ

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన కొప్పురపు రాజేంద్రప్రసాద్ రెడ్డి రూ.15వేల విలువైన మైక్‌సెట్‌ను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం అందజేసినట్లు తెలిపారు.

ధాన్యం తడిసినా కొనుగోలు చేస్తాం

చిల్పూరు: అకాల వర్షాలకు ధాన్యం తడిసినా కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం పూర్తయ్యేవరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులుంటే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

నియామకం



రమ

చిల్పూరు: కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పోలు రమను మండల మహిళా అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం పేర్కొన్నారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన జనగామ యాదగిరిని పార్లమెంట్ ఎన్నికల మండల కోఆర్డినేటర్‌గా నియమించారు.

24న మండల సమావేశం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 24న మండల సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు తెలిపారు. ఆదివారం ఎంపీపీ మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. పలు అభివృద్ధి పనుపై సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. సకాలంలో అధికారులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

సంతాపం

పాలకుర్తి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ మధుయాష్కి గౌడ్ తల్లి అనసూయమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం హైదరాబాద్‌లో పీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల అడిషనల్ ఇన్‌చార్జ్ పులి గణేష్‌గౌడ్.. అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

నామినేషన్ దాఖలుకు తరలిరండి

కొడకండ్ల: వరంగల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ సోమవారం నామినేషన్ వేస్తున్నందున బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. వరంగల్ కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటలకు సుధీర్‌కుమార్ నామినేషన్ వేయడం జరుగుతుందని, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



బచ్చన్నపేట: ఆలయంలో వేసిన చలువ పందిరి



జఫర్‌గఢ్: ముస్తాబైన శివాలయం

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో కురుమ కులస్తులు నిర్వహించే బీరప్ప పెద్ద పండుగకు నూతనంగా నిర్మించిన చండీశ్వర బీరప్ప, కామరాతి, అక్కా మహంకాళి దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కురుమ కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన మంద పోచమ్మ పూజ, 27న మైలలు తీయడం, 28న బియ్యం సుంకు, గంగకు వెళ్లడం, రాత్రి లగ్నబోనాలు, 29న బీరప్ప కామరాతి కల్యాణం, 30న కాశీరామక్క కథ, మే 1న గారడి వేశం, రాత్రి నాగబెల్లి బోనాలు, 2న అక్క మహంకాళి, బోగన్న, బీరప్ప, కామరాతి వేశాలు, 3న భయ్యన్నకు పూజ, 4న మైలలు తీయడం, రస్తు పంచు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేటి నుంచి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనోత్సవం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉమానీలకంఠ పరమేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కమిటీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు అన్నెబోయిన భిక్షపతి మాట్లాడుతూ వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య జరగనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈనెల 22వ తేదీన ప్రారంభమై 24న ముగుస్తాయని చెప్పారు. మొదటి రోజు ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం తదితర పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 23వ తేదీన రుద్రాభిషేకం ధాన్యాధివాసం, పుష్పాధివాసం, మంత్రపుష్పంతో పాటు తీర్థప్రసాద వితరణ, 24వ తేదీన యంత్ర ప్రతిష్ఠ, పూర్ణాహుతి, కుంభాభిషేకం, శివకల్యాణం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాటికాయల యాకయ్య, కన్న సోమశేఖర్, జ్యోతి యాకయ్య, ఎస్ రమేష్, సోమశ్వేర్, యుగేందర్, అంజయ్య, నర్సింగం, రంజిత్‌సింగ్, బైరి రవి, విజయ్‌గౌడ్, రాజేందర్, యాదగిరి, రాజు, ఎల్లయ్య, రమేష్, ఎల్లయ్య, సోమనర్సయ్య, సంబయ్య పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

తరిగొప్పుల: మండలకేంద్రంలో పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి, దుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా గ్రామంలోని పోచమ్మ అమ్మవారితో పాటు, సోలిపురం నల్లపోచమ్మ అమ్మవారికి గ్రామంలోని ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా రథోత్సవం



చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామంలో శ్రీరామ నమవి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం దోపు (రథోత్సవం) వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేద మంత్రాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై సీతారామలక్ష్మణ హనుమంతుని విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా సీతారామచంద్రస్వామి సేవా సొసైటీ బాధ్యుడు జూలూరి రాజు, ఆలయ చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్, ఎంపీటీసీ పాశం విరీషసురేష్ మాట్లాడుతూ దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

దేశ సామాజిక భద్రత బీజేపీతోనే సాధ్యం



దేవరుప్పుల: మాట్లాడుతున్న అరూరి రమేశ్



రఘునాథపల్లి: ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వెంకటేశంయాదవ్, తదితరులు

దేవరుప్పుల: దేశ పరిరక్షణతోపాటు సామాజిక భద్రత కల్పన బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారసత్వ, స్వార్థంలేని రాజకీయాలతో సుభిక్ష పరిపాలన అందిస్తున్న మోదీ సత్తాను ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయన్నారు. బీజేపీలో సామాజిక న్యాయం ఉందనే నమ్మకంతో పార్టీలో చేరిన తరుణంలో ఎన్నికల్లో అన్ని వర్గాల సహకారుల అందించి పార్లమెంటుకు పంపాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, దొంగరి మహేందర్, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ , మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, రాజోజు నర్సింహాచారి, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వినర్ కె శివకుమార్, బీజేవైఎం మండల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

రఘునాథపల్లి: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశంయాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని కోమల్లలో బూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశంయాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం ఎంతో పురోగతి సాధించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, యకులు బాల్నె వెంకటయ్య, అవదూత శంకరయ్య, పెద్దపల్లి యాదగిరి, యాట చింటు, పిండి అనిల్, హరినాథ్, అనిల్, రాజు, చందర్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు: బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు గంటి ఉపేందర్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టగా వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు తమవిగా ప్రచారం చేసుకుంటున్నాయని అన్నారు. పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కేంద్రం అందిస్తున్న పథకాలను వివరిస్తూ రమేశ్ గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఊరడి రాజు, కుమార్, రజనీకర్, శ్రవణ్, ఎలిశాల శ్రీనివాస్, అశోక్‌యాదవ్, అరూరి కోర్నెల్, రమేష్ పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ



మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

దేవరుప్పుల: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకంగా మారిందని పాలకుర్తి సీఐ గట్ల మహేంద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామచంద్రాపురం, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లె, పాలకుర్తి పరిధి ముత్తారం, తొర్రూరు, కొడకండ్ల పరిధి నర్సింగాపురం తదితర గ్రామాలకు సీఐ మహేంద్‌రెడ్డితోపాటు ఎస్సైలు చెన్నకేశవులు, శ్రవణ్‌కుమార్ కలిసి 3.15 గంటల్లో 41 కిలోమీటర్లను సైకిల్ సవారీ చేస్తూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ పలు రుగ్మతలపై అవగాహన కల్పించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా కొనసాగేలా పాటుపడాలని, ఎన్నికల కోడ్ నిబంధనలు, ఓటు హక్కు వినియోగంపై వివరించారు. పలు నేరాలను కట్టడి చేసేదిశలో ప్రతి గ్రామ కూడలిలో సీసీ కెమెరాల ఆవశ్యకత తెలుపుతూ ఆయా గ్రామాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఏర్పాటు చేసేందుకు సహకరించాలన్నారు. రోడ్డు నిబంధనలను విస్మరించడంతో పలు చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఆయా ఏరియాలను గుర్తించి నివారించేందుకు శాఖా పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి



బచ్చన్నపేట: వాహనాలను ప్రారంభిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



జనగామ: భువనగిరి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని పార్టీ సత్తా చాటాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండల కేంద్రం నుంచి 50 వాహనాల్లో కార్యకర్తలు, నాయకులు ఆదివారం తరలివెళ్లారు. వాహనాలకు ప్రతాప్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, నాయకులు నల్లగోమని బాలకిషన్‌గౌడ్, పిన్నింటి నారాయణరెడ్డి, జంగిటి విద్యానాథ్, చల్ల సురేందర్ రెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఇప్ప శ్రీధర్‌రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భువనగిరికి తరలిన కాంగ్రెస్ నాయకులు

జనగామ: భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేశం, వేముల మల్లేష్, బక్క శ్రీనివాస్, నోముల సోమయ్య, బోరెల్లి సిద్దులు, అయిల శ్రీనివాస్, నోముల రాజు గౌడ్, గా జుల శేఖర్, దేవర సత్యనారాయణ, అయిల రమేష్, వల్లాల శ్రీకాంత్ తరలివెళ్లారు.

'ఎంపీగా నర్సయ్యను గెలిపించాలి'



మాట్లాడుతున్న బీరప్ప

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ బేజాడి బీరప్ప పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి గల్లీలో బీజేపీకి ఓటు వేస్తే ఢిల్లీ పీఠంపై ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఉంటారని అన్నారు. ఇప్పటి వరకు అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ మరిన్ని పథకాలను ప్రవేశపెడతారని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, రాష్ట్ర నాయకులు మహిపాల్, నాయకులు పెండెం నాగేష్, వేములవాడ సీతారాములు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీతోనే ప్రగతి

నర్మెట: సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదాన్ని అక్షరాల ఆచరణలో చూపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశప్రగతి ముడిపడి ఉందని బీజేపీ మండల శాఖ అధక్షుడు ధరావత్ రాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి డోర్ స్టిక్కర్లను అంటించి కరపత్రాలను అందజేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో కమలం పువ్వుగుర్తుకు ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెతుకు సిద్దులు, ముదిగొండ ప్రభాకర్, గంగం గాల్ రెడ్డి, చలం శంకర్, శివ, అవినాష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయండి

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 24న మడికొండలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలకు కట్టుబడి ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులమతాల చిచ్చు పెట్టడం తప్ప రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మేజార్టీతో గెలిపించాలని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిన ఆవశ్యకత ఉందని, సీఎం పర్యటనకు మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న శిరీష్‌రెడ్డి



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో మాట్లాడుతున్న జగదీష్‌చందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పగూడెం, సముద్రాల, అక్కపెల్లిగూడెం, కోమటిగూడెం తదితర గ్రామాల్లో పార్టీ బూత్ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను ఆదివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. నాయకులు బెలిదె వెంకన్న, ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, గుండె నర్సయ్య, పడిశాల వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, సింగపురం దయాకర్, వెంకటయ్య, తోట వెంకన్న, నాయకులు బూర్ల శంకర్, తోట వెంకన్న, రాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆయా గ్రామాల కార్యకర్తలతో సమావేశమై బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జెడ్పీటీసీ బొల్లం అజయ్, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ నడికట్టు నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, కోళ్ల రవిగౌడ్, మాసంపల్లి లింగాజీ, బొనాసి క్రాంతికుమార్, నామాల బుచ్చయ్య పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపునకు కృషి

చిల్పూరు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కృషిచేస్తామని నాయకులు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పలు గ్రామాల్లో కాంగ్రెస్ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీలో బలం పెరిగిందని ఎంపీగా కావ్య గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతందని అన్నారు. పాశం సురేష్, గడ్డమీది సురేష్, తీగల మహేందర్, మామిడాల లింగారెడ్డి, ఏదునూరి రవీందర్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, రంగు రమేష్, యశ్వంత్‌రెడ్డి, మోతె శ్రీనివాస్, బాలరాజు, రజని తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

జఫర్‌గఢ్: వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నెబోయిన భిక్షపతి, నూకల ఐలయ్య, మంచాల ఎల్లయ్య, కట్టా మనోజ్‌రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో బూత్ కమిటీల నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడారు. సభ్యులు రడపాక సుదర్శన్, ఇల్లందుల బేబి శ్రీనివాస్, కుల్లా మోహన్‌రావు, చిట్టిమళ్ల కృష్ణమూర్తి, బీరం దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అశోక్, నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: సమావేశంలో పాల్గొన్న నాయకులు



జఫర్‌గఢ్ తిడుగులో మాట్లాడుతున్న ఐలయ్య

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ: సమ్మేళనంలో పాల్గొన్న, ఇంటర్మీడియట్ పూర్వవిద్యార్థులు



లింగాలఘణపురం: సమ్మేళనంలో పాల్గొన్న టెన్త్ పూర్వవిద్యార్థులు

జనగామ: పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988–90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ గురువులు, ఫిజిక్స్ లెక్చరర్ ఎన్.సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడున్నర దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని జీవిత మధుర ఘట్టాలను స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. జీవితంలో కీలకమైన ఇంటర్ విద్యను సద్వినియోగం చేసుకునే ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఆశించిన రంగాల్లో అగ్రభాగాన నిలుస్తారని తెలిపారు. అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువు సంజీవరెడ్డి–విజయ దంపతులకు బంగారు ఉంగరం బహూకరించి, సత్కరించారు. అలాగే కల్నల్, డాక్టర్ మాచర్ల భిక్షపతి–స్వరూపలను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలతో చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ ఇదే స్నేహాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2006–2007 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. పాఠశాల హెడ్మాస్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు ప్రభాకర్, లింగారెడ్డి, బాలనర్సయ్య, నాగభూషణం, ప్రసాద్, లక్ష్మి, భవాని, రత్నాకరెడ్డిని సన్మానించారు. పూర్వవిద్యార్థులు కె.నర్సిరెడ్డి, కార్తీక్, మధు, రాజు, శ్రీశైలం, జహంగీర్, శ్రవణ్, కల్యాణి, రజిత, రజినీ, సమీన, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్‌ఎస్‌లోకే..



బీఆర్‌ఎస్‌లో చేరిన కృష్ణమూర్తి

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రజాపాలనతో ప్రతిపక్షాలకు ఇక తావుండదు అనే మీమాంసతో ఇటీవల అధికార పార్టీలో చేరిన పలువురు తిరిగి నెలగడవముందే సొంత గూటికి చేరుతున్న వైనం చిన్నమడూరులో చోటుచేసుకుంది. ఇటీవల గాంధీభవన్‌లో భారీచేరికల సందర్భంగా చిన్నమడూరుకు చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ముసిగుంపుల కృష్ణమూర్తి కాంగ్రెస్‌లో చేరి తిరిగి బీఆర్‌ఎస్‌లో ఆదివారం చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు గొడుగు సుజాత మల్లిఖార్జున్, బీఆర్‌ఎస్ మండల నాయకులు మేడ సోమనర్సయ్య, నియోజకవర్గ యువజన నాయకుడు వంగ అర్జున్ ఉన్నారు.